క్లుప్తంగా

గుంకలాం సచివాలయాన్ని ప్రారంభించిన డిప్యూటీ స్పీకర్



సచివాలయ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

విజయనగరం రూరల్: మండలంలోని గుంకలాం గ్రామంలో రూ.25 లక్షలతో నూతనంగా నిర్మించిన టైప్ – 2 గ్రామ సచివాలయ భవనాన్ని శాసనసభ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన భవన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన వసతులను ఆయన పరిశీలించారు. అన్ని రకాల సేవలకు నిలయమైన సచివాలయం అందరికీ అందుబాటులో ఉన్న ప్రదేశంలో నిర్మించారని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్తులకు సూచించారు. సచివాలయ సిబ్బందితో మాట్లాడిన ఆయన అక్కడ పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. లోఓల్టేజి సమస్యలను పరిష్కారంలో భాగంగా గుంకలాంలో రూ.6.8 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన 63 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్‌ను డిప్యూటీ స్పీకర్ కోలగట్ల మీట నొక్కి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ మామిడి అప్పలనాయుడు, వైస్ ఎంపీపీ కర్రోతు నారాయణ, గుంకలాం సర్పంచ్ కునుకు వెంకటరావు, తహసీల్దార్ కోరాడ శ్రీనివాసరావు, మండల శాఖ అధికారులు, పలు గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



కార్యక్రమంలో మాట్లాడుతున్న సీడీపీఓ ప్రసన్న

విజయనగరం ఫోర్ట్: గర్భిణులు మంచి ఆహారాన్ని తీసుకోవాలని సీడీపీఓ ప్రసన్న అన్నారు. పోషకాహార మాసోత్సవాలు సందర్భంగా అయ్యన్నపేట అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం నిర్వహించిన సదస్సులో ఆమె మాట్లాడారు. గర్భిణులు మంచి పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకుంటే పుట్టబోయే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇచ్చిన పౌష్టికాహారాన్ని సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సైలాడ ఈశ్వరమ్మ, సూపర్‌వైజర్ బి.అనురాధ తదితరులు పాల్గొన్నారు.

108 ఉద్యోగికి ఆర్థిక సాయం



తవిటినాయుడుకు ఆర్థిక సాయం చేస్తున్న 108 పైలెట్లు

విజయనగరం ఫోర్ట్: 108 ఉద్యోగికి తోటి ఉద్యోగులు ఆర్థిక సాయాన్ని అందించారు. పార్వతీపురం మన్యం జిల్లా జియ్యమ్మవలస 108 అంబులెన్సు పైలెట్‌గా పని చేస్తున్న బి.తవిటినాయుడు తీవ్ర అనారోగ్యంతో విజయనగరంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఇతనికి 108 సంస్థలో పని చేస్తున్న పైలెట్లు మంగళవారం ఆస్పత్రికి వెళ్లి రూ.70,300 ఆర్థిక సాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో పార్వతీపురం మన్యం జిల్లా 108 ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గొర్లె అప్పలనాయుడు, కార్యదర్శి వెంకటరమణ, విజయనగరం జిల్లా అధ్యక్షుడు వేమలి అప్పలనాయుడు, కె.గోపాలం, తదితరులు పాల్గొన్నారు.

ఉప సర్పంచ్‌కు మంత్రి అభినందన

సాలూరు: పాచిపెంట మండలం మాతుమూరు ఉప సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన వైఎస్సార్‌సీపీ మద్దతుదారురాలు దళాయి గంగమ్మను ఉప ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్నదొర అభినందించారు. మంగళవారం ఉప ముఖ్యమంత్రిని పట్టణంలో ఆయన గృహంలో స్థానిక నాయకుల ఆధ్వర్యంలో ఉప సర్పంచ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఉప సర్పంచ్‌ను ఆయన అభినందించారు. వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు గొట్టాపు ముత్యాలునాయుడు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో వైద్య శిబిరం



వైద్య శిబిరాన్ని సందర్శించిన కలెక్టర్ నాగలక్ష్మి, డీఆర్‌ఓ గణపతిరావు

విజయనగరం అర్బన్: కలెక్టర్ ఆదేశాల మేరకు మిమ్స్ వైద్య నిపుణులు కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. కలెక్టరేట్ ప్రాంగణంలో ఉన్న వివిధ శాఖల ఉద్యోగ, అధికారులు సుమారు వంద మంది శిబిరంలో పాల్గొన్ని వైద్య పరీక్షలను చేయించుకున్నారు. శిబిరాన్ని కలెక్టర్ నాగలక్ష్మి ఎస్, డీఆర్‌ఓ ఎం.గణపతిరావు సందర్శించారు.

రాష్ట్రంలో సంక్షేమ పాలన

- ఎంపీ బెల్లాన, ఎమ్మెల్యే బడ్డుకొండ, ఎమ్మెల్సీ పెనుమత్స



బహిరంగ సభలో మాట్లాడుతున్న ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, చిత్రంలో ఎమ్మెల్యే బడ్డుకొండ, ఎమ్మెల్సీ పెనుమత్స తదితరులు

డెంకాడ: రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో సంక్షేమ పాలన నడుస్తోందని, ఇది దేశానికే ఆదర్శంగా ఉందని ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్‌బాబు అన్నారు. మండలంలోని జొన్నాడలో రైతు భరోసా కేంద్రాన్ని మంగళవారం వీరు ప్రారంభించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో వారు మాట్లాడారు. రాష్ట్రంలో ప్రతిపక్ష టీడీపీ, జనసేన పార్టీలు సిద్ధాంతం లేకుండా రాద్ధాంతం చేస్తున్నాయని.. ప్రజలు వీటిని నమ్మే పరిస్థితి లేదన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనన్ని సంక్షేమ పథకాలు రాష్ట్రంలో అమలు జరుగుతున్నాయన్నారు. చంద్రబాబు మతిభ్రమించి మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. అధికారంలో ఉన్నప్పుడు చేసింది ఏమీలేక ఇప్పుడు వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. పవన్‌కల్యాణ్



జొన్నాడలో ఆర్‌బీకేను ప్రారంభిస్తున్న ఎంపీ బెల్లాన, ఎమ్మెల్యే బడ్డుకొండ తదితరులు

మైక్ పట్టుకొని ఊగిపోవడం తప్ప ప్రజలకు ఏమి చేస్తామో చెప్పలేకపోతున్నాడన్నారు. సీఎం జగన్ పైన, వైఎస్సార్‌సీపీ నాయకులపై తమ అనుకూల మీడియాతో వ్యతిరేకంగా ప్రచారం చేయిస్తున్నారని, అయినా ప్రజలు విశ్వసించడం లేదన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రభుత్వ పాలన ప్రజల ముంగిటకు తెచ్చారని వివరించారు. దీంతో లక్షలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాన్నారు. రైతులు విత్తనాలు, ఎరువుల తదితర అవసరాల కోసం మండల, జిల్లా కేంద్రాల చుట్టూ ఖర్చు చేసి తిరిగేవారని, ఇప్పుడు ఆర్‌బీకేల ద్వారా రైతుల ముంగిటకే సేవలు తెచ్చారని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనన్ని సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అమలు జరుగుతున్నాయని తెలిపారు. జొన్నాడ నుంచి ఆకులపేట మీదుగా అక్కివరం తారురోడ్డు పనులు రూ.4 కోట్లతో మంజూరయ్యాయని చెప్పారు. జొన్నాడ, ఆకులపేట సర్పంచ్‌లు కోరాడ రమణి, సువ్వాడ రమేష్ అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో నియోజకవర్గ పరిశీలకుడు అంధవరపు సూరిబాబు మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ స్వరూపారాణి, తహసీల్దార్ ఆదిలక్ష్మి, ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు, నెల్లిమర్ల, డెంకాడ జడ్పీటీసీ సభ్యులు గదల సన్యాసినాయుడు, బడ్డుకొండ లక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు త్రిపురగిరి దేవి, మండలాల పార్టీ అధ్యక్షులు చనుమల్లు వెంకటరమణ, అప్పలనాయుడు, నెల్లిమర్ల నగర పార్టీ అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు, వైస్ ఎంపీపీలు పిన్నింటి తమ్మునాయుడు, సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ నాయకుడు కోరాడ కోటినాయుడు, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ విభాగాల డైరెక్టర్లు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

తల్లీబిడ్డ సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

డెంకాడ: తల్లీబిడ్డ సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్రంలోని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పని చేస్తోందని విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, నెల్లిమర ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్‌బాబు అన్నారు. పౌష్టికాహార మాసోత్సవాలను మండలంలోని జొన్నాడ గ్రామంలో మంగళవారం నిర్వహించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు వివిధ రకాల పౌష్టికాహారంతో కూడిన వంటకాలను ప్రదర్శించారు. వీటిని ప్రజాప్రతినిధులు రుచి చూసి చక్కగా ఉన్నాయని ప్రశంసించారు. అనంతరం గర్భిణులకు సీమంత కార్యక్రమం నిర్వహించడంతో ప్రజాప్రతినిధులు వారిని దీవించారు. ఈ సందర్భంగా ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యే బడ్డుకొండ, ఎమ్మెల్సీ పెనుమత్స మాట్లాడుతూ గర్భిణులు ఆరోగ్యంగా ఉండి పండంటి బిడ్డకు జన్మనివ్వాలన్న ఆకాంక్షతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక పౌష్టికాహారం పదార్థాలను అందిస్తున్నారని తెలిపారు. అనంతరం అంగన్‌వాడీ కార్యకర్తలకు ప్రభుత్వం మంజూరు చేసిన యూనిఫాం చీరలను అందజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకుడు అందవరపు సూరిబాబు, ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు, జడ్పీటీసీ సభ్యుడు బడుకొండ లక్ష్మి, వైస్ ఎంపీపీ పిన్నింటి తమ్మునాయుడు, జొన్నాడ, ఆకులపేట సర్పంచ్‌లు కోరాడ రమణి, సువ్వాడ రమేష్, ఎంపీటీసీ సభ్యురాలు త్రిపురగిరి దేవి, ఐసీడీఎస్ సీడీపీఓ ఎస్తేర్‌రాణి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, అంగన్‌వాడీ అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అంగన్‌వాడీ కార్యకర్తలకు యూనిఫాం చీరలు అందజేస్తున్న ఎంపీ బెల్లాన, ఎమ్మెల్యే బడ్డుకొండ, ఎమ్మెల్సీ పెనుమత్స, పరిశీలకులు సూరిబాబు తదితరులు

కోనాడ హాస్టల్ పునరుద్ధరణకు చర్యలు

డెంకాడ: పూసపాటిరేగ మండలంలోని కోనాడ హాస్టల్ పునరుద్ధరణకు అధికారులు చర్యలు చేపట్టాలని నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు సూచించారు. జొన్నాడలో నెల్లిమర్ల నియోజకవర్గ స్థాయి ప్రభుత్వ హాస్టల్స్ సలహా మండలి సమావేశం మంగళవారం జరిగింది. ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్‌బాబు, నియోజకవర్గ పరిశీలకులు అందవరపు సూరిబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, హాస్టల్ సలహా మండలి చైర్మన్ బడ్డుకొండ అప్పలనాయుడు మాట్లాడుతూ కోనాడ హాస్టల్‌ను ఎత్తివేసే సమయంలో సమాచారాన్న తనకు చేరేయాల్సిన అవసరం లేదా అని హాస్టల్ అధికారులను ప్రశ్నించారు. దీనిపై ప్రజలకు ఎవరు సమాధానం చెబుతారని నిలదీశారు. కోటి రూపాయిలతో కోనాడకు హాస్టల్ భవనాలు నిర్మిస్తే హాస్టల్‌ను ఎత్తివేయడం ఏమిటని ప్రశ్నించారు. దీనిని పునరుద్ధరించేందుకు కావాల్సిన ప్రక్రియను ప్రారంభించాలని, తాను కూడా ఉన్నతాధికారులతో మాట్లాడుతానని చెప్పారు. నెల్లిమర్ల నియోజకవర్గంలోని హాస్టల్‌పై సమీక్షించారు. హాస్టల్స్‌లో ప్రస్తుతం ఎంత మంది విద్యార్థులు ఉన్నారు, హాస్టల్స్‌లో మౌలిక సదుపాయాల పరిస్థితిపై ఆరా తీశారు. అవసరమైన నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు, జడ్పీటీసీ సభ్యులు గదల సన్యాసినాయుడు, బడుకొండ లక్ష్మి, సర్పంచ్‌లు కోరాడ రమణి, సువ్వాడ రమేష్, ఎంపీటీసీ సభ్యురాలు త్రిపురగిరి దేవి, నెల్లిమర్ల మండల పార్టీ అధ్యక్షుడు చనుమల్లు వెంకటరమణ, నెల్లిమర్ల నగరపార్టీ అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు, వైస్ ఎంపీపీలు పిన్నింటి తమ్మునాయుడు, సత్యనారాయణ, ఉప్పాడ శివారెడ్డి, అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ అధికారి రాజులమ్మ, వార్డెన్లు తదితరులు పాల్గొన్నారు

ఉచిత వైద్య శిబిరాలు పేదలకు ఉపయుక్తం

- డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి



శిబిరంలో పరీక్షలు చేయించుకుంటున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

విజయనగరం: పేదలకు ఉపయుక్తంగా ఉండే విధంగా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని ఏపీ శాసనసభ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. స్థానిక రంగాల వీధిలో శ్రీ గౌరీ సేవా సంఘం, రోటరీ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం మంగళవారం నిర్వహించారు. డాక్టర్ తిరుమల ప్రసాద్ ఆధ్వర్యంలో వైద్య శిబిరంలో పేదలకు వైద్య సేవలు అందించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఉచిత వైద్య శిబిరం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ పేదలకు వైద్యసహాయాన్ని అందించాలన్న మంచి ఆలోచన పలువురికి ఆదర్శప్రాయంగా నిలవటం మంచి పరిణామంగా పేర్కొన్నారు. విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన ఫుడ్ బ్యాంకులకు రెండేళ్లుగా ఎన్‌సీఎస్ థియేటర్ వద్ద ఆహారాన్ని నిరంతరంగా అందిస్తున్న గౌరీ సేవా సంఘం ప్రతినిధులను అభినందిసున్నట్లు తెలిపారు. ప్రతి నెల ఈ సంఘం తరఫున వైద్య శిబిరాన్ని రంగాల వీధిలో ఉన్న కమ్యూనిటీ హాల్లో నిర్వహిస్తామని నిర్వాహకులు చెప్పడం ఆనందాన్నిస్తోందన్నారు. కార్యక్రమంలో లోక్‌సత్తా పార్టీ నాయకులు భీశెట్టి బాబ్జి, గవర కార్పొరేషన్ డైరెక్టర్ రుక్మిణి, వైఎస్సార్‌సీపీ నాయకులు యడ్ల రాజేష్, ఏఏ రావు, కాంగ్రెస్ నేత శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సేవకు ప్రతిరూపం మదర్ థెరిసా



కార్యక్రమంలో మాట్లాడుతున్న కోలగట్ల వీరభద్రస్వామి

విజయనగరం ఫోర్ట్: సేవకు ప్రతి రూపం మదర్ థెరిసా అని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో మంగళవారం మదర్ థెరిసా వర్ధంతి సందర్భంగా థెరిసా క్లబ్ వారు చీరలు, భోజనం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ వైద్య సిబ్బంది థెరిసా సేవాగుణాన్ని అలవర్చుకోవాలన్నారు. తీవ్రమైన వ్యాధులతో ఉన్న వారికి సైతం మదర్ థెరిసా ఎంతో ప్రేమగా సేవలు అందించారని తెలిపారు. అనంతరం విశ్రాంత డీఈఓ మత్స్య స్వామినాయుడును సన్మానించారు. కార్యక్రమంలో డీసీహెచ్‌ఎస్ డాక్టర్ బి.గౌరీశంకర్, సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ సంబంగి అప్పలనాయుడు, .థెరిసా క్లబ్ అధ్యక్షులు గుడిస శ్రీనివాసరావు కార్యదర్శి కురియకోస్ తదితరులు పాల్గొన్నారు.

సమాజ నిర్దేశకుడు ఉపాధ్యాయుడు



డెంకాడ: డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న ఎంపీ బెల్లాన, ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్‌బాబు



విజయనగరం టౌన్: రెడ్‌క్రాస్‌లో యోగా గురువు శివరాంకు సత్కారం



నెల్లిమర్ల రూరల్: సతివాడ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న గ్రామ పెద్దలు

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులతోనే నవ సమాజ నిర్మాణం సాధ్యమని పలువురు వక్తలు అన్నారు. సమాజ దిశ నిర్దేశకులు ఉపాధ్యాయులేనని పేర్కొన్నారు. నేటి బాలలు రేపటి పౌరులుగా తీర్చిదిద్దే గురుతరమైన బాధ్యత ఉపాధ్యాయులదేనని అన్నారు. కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు, అధికారులు పాల్గొన్నారు. – సాక్షి నెట్‌వర్క్



నెల్లిమర్ల రూరల్:సెంచూరియన్ యూనివర్సిటీలో సీనియర్ ప్రొఫెసర్ శాంతమ్మను సత్కరిస్తున్న రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి తదితరులు

ఘనంగా జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు



విజయనగరం రూరల్: రక్తదాన శిబిరం

జిల్లా పరిషత్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు జిల్లా వ్యాప్తంగా పార్టీ శ్రేణులు, ఆయన అభిమానులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. రక్తదాన శిబిరాల్లో అభిమానులు రక్తదానం చేశారు. ఉచిత వైద్య శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. – సాక్షి నెట్‌వర్క్



విజయనగరం: చిన్నశ్రీను సోల్జర్స్ ఆధ్వర్యంలో ఫుడ్‌కోర్టులో పేదలకు అన్నదానం



విజయనగరం: పేదలకు స్టీల్‌పాత్రల పంపిణీ



నెల్లిమర్ల రూరల్: మొయిదలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ, ఎమ్మెల్సీ పెనుమత్స



భోగాపురం: జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి



పూసపాటిరేగ: మజ్జి శ్రీనివాసరావు జన్మదిన వేడుకల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు



డెంకాడ: కేక్ కట్ చేస్తున్న ఎంపీ బెల్లాన, ఎమ్మెల్యే బడ్డుకొండ, ఎమ్మెల్సీ పెనుమత్స, నియోజకవర్గ పరిశీలకుడు సూరిబాబు తదితరులు

మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ

నెల్లిమర్ల: పట్టణంలోని సాధన యువజన సంఘం 12 వసంతాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా జరజాపుపేట, ఉన్నత పాఠశాలలో మంగళవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అప్పలనాయుడు, కూర్మారావు, ఉమామహేష్, అసిరినాయుడు, మురళీ, పీఈటీ, సంఘం అధ్యక్షుడు పి.దుర్గాప్రసాద్, ప్రధాన కార్యదర్శి పి.వెంకటరమణ, సభ్యులు టి.అశోక్, కె సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఆటోడ్రైవర్ల సంక్షేమ బోర్డుకు వినతి



కోట వద్ద నిరసన తెలుపుతున్న ఆటో డ్రైవర్లు

విజయనగరం పూల్‌బాగ్: ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సీఐటీయూ నగర అధ్యక్ష, కార్యదర్శులు ఎ.జగన్‌మోహన్‌రావు, బి.రమణ డిమాండ్ చేశారు. జిల్లా ఆటోవర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక కోట వద్ద మంగళవారం రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరలతో డ్రైవర్లంతా ఇబ్బంది పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రవాణా రంగాన్ని కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టేందుకు మోదీ మోటారు వాహనచట్టం – 2020లో సవరణలు చేశారని, వీటి రద్దు కోసం దేశ వ్యాప్త ఆందోళనకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా ఈ నెల 16, 17 తేదీల్లో రాష్ట్ర వర్క్‌షాప్ కర్నూల్లో నిర్వహిస్తున్నామని, అక్టోబర్ 6న చలో రాజభవన్ ఉంటుందన్నారు. కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు కంది త్రినాద్, లక్ష్మణ్‌దొర, రామారావు, సురేష్, తిరుపతిరావు, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలి



ద్వారం దుర్గాప్రసాదరావును సత్కరిస్తున్న అకాడమీ నిర్వహకులు

విజయనగరం టౌన్: సంగీతం నేర్చుకుంటున్న ప్రతి ఒక్కరూ లైబ్రరీని సద్వినియోగం చేసుకోవాలని ప్రఖ్యాత వయోలిన్ విద్వాంసులు ద్వారం దుర్గాప్రసాదరావు అన్నారు. స్థానిక కొత్తఅగ్రహారంలో ఉన్న రోటరీ ద్వారం నరసింగరావు స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో నడపబడుతున్న మ్యూజిక్ అకాడమీలో మంగళవారం ద్వారమ్స్ పేరుతో లైబ్రరీని ప్రారంభించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవం రోజున లైబ్రరీని ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం నిర్వహకులు ఆయన్ను దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అకాడమీ ప్రిన్సిపల్ మండపాక రవి, ఎ.పద్మప్రియ, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF SURNAME

I, **VADAKANDRA SIVA LAKSHMI**, W/O VADAKANDRA SATYANARAYANA SIVA RAMA KRISHNA resident of Flat No. 503, Subhasri Apartment, Pradeepnagar, Vizianagaram. My Name was mistakenly written in my Aadhar, Pan Card & Passport as **VADAKANDARA SIVA LAKSHMI** but correct name is **VADAKANDRA SIVA LAKSHMI** as per civil document.

CHANGE OF SURNAME

I, **VADAKANDRA SATYANARAYANA SIVA RAMA KRISHNA**, S/O Late Satyanarayana resident of Flat No. 503, Subhasri Apartment, Pradeepnagar, Vizianagaram. My Name was mistakenly written in my Aadhar, Pan Card & Passport as **VADAKANDARA SATYANARAYANA SIVA RAMA KRISHNA** but correct name is **VADAKANDRA SATYANARAYANA SIVA RAMA KRISHNA** as per civil document.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
విజయనగరం
9951602843
Office mail : vzmadvt@gmail.com